ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.24.01.25 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జల సంరక్షణ కోసం మన దేశం దృఢంగా కట్టుబడి ఉందని జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్ చెప్పారు.
2. మహారాష్ట్రలోని భాంద్రా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు మృతులకు రక్షణశాఖ మంత్రి రాజ్ నాధ్ సింగ్ సంతాపం తెలిపారు.
3. ఓటర్ల బయోమెట్రిక్ ప్రామాణీకరణ అనేది సరికొత్త ఆశాజనక ఆవిష్కరణ అని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు.
4. ఈ నెల 26వ తేదీన ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో జరిగే గణతంత్ర దినోత్సవ ప్రత్యక్ష ప్రసారానికి ఆకాశవాణి, దూరదర్శన్ లు పూర్తి సన్నాహాలు చేశాయని సమాచార ప్రసారశాఖ కార్యదర్శి సంజయ్ జాజు చెప్పారు.

-------

**JAL SHAKTI-DAVOS**

జల సంరక్షణ కోసం మన దేశం కట్టుబడి ఉండడమే కాకుండా, ఈ ముఖ్యమైన రంగంలో పరివర్తనాత్మక విప్లవం తీసుకువస్తోందని జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్ స్పష్టం చేశారు. దావోస్ లో 2025 ప్రపంచ ఆర్థిక ఫోరం భారత వేదికపై ఆయన కీలకోపన్యాసం చేస్తూ పెద్ద ఎత్తున కృషి చేస్తూ మన దేశం జలవనరులను గణనీయంగా పటిష్టం చేసిందని, సుస్థిరమైన జల యాజమాన్యం కోసం భౌతిక ప్రమాణాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. పటిష్టమైన

అంతర్జాతీయ సహకారం, సమిష్టి కృషి అవసరమని పిలుపునిస్తూ సిఆర్ పాటిల్ వాతావరణ మార్పు, అధిక జనాభా, అధిక జలవినియోగం పెరగడం వల్ల నీటి కొరత ప్రపంచ సవాలుగా3 మారిందన్నారు. గ్రామీణ భారతావనికి సురక్షిత త్రాగునీరు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రభుత్వం చెప్పుకోదగ్గ ప్రగతిని సాధించిందని సిఆర్ పాటిల్ చెప్పారు. నీరు, పారిశుద్ధ్యం, స్వచ్ఛత ఆవిష్కరణలో మన దేశ ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు వాతావరణ వాష్ అండ్ సుస్థిరత, నీరు, పారిశుద్ధ్యం, స్వచ్ఛత సేవలు అందరికీ సమానమైన, సమ్మిళిత అందుబాటును ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు జరగాలని నొక్కి చెప్పేందుకు ప్రపంచ ఆర్థిక ఫోరం జలశక్తి మంత్రిత్వశాఖకు ఒక వేదికను అందించింది.

**EVE. PM KARPURI THAKUR**

బీహార్ మాజీ ముఖ్యమంత్రి , భారతరత్న కర్పూరి ఠాకూర్ కు ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి నివాళులు అర్పించారు. కర్పూరి ఠాకూర్ సామాజిక న్యాయ ప్రవక్త అని, అత్యధిక జనాభాకు విస్తృత అవకాశాలు కల్పిస్తూ ఆయన రిజర్వేషన్లు అమలు  చేశారని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఒక సందేశం ఇస్తూ కర్పూరి ఠాకూర్ తన జీవితం అంతా సామాజిక న్యాయం కోసం అంకితం చేశారని, ఇందుకోసం అనేక విధాలుగా కృషి చేశారని అన్నారు. కర్పూరి ఠాకూర్ జీవితం, ఆదర్శాలు దేశంలోని ప్రతి తరానికి స్ఫూర్తి నిస్తూనే ఉంటాయని కూడా ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**RAJNATH BLAST**

మహారాష్ట్రలోని భాంద్రాలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు మృతులకు రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ సంతాపం తెలిపారు. ఈ పేలుడు పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని రక్షణమంత్రి సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సంఘటనా స్థలంలో సహాయక రక్షణ బృందాలను మొహరించారని , బాధితులకు సహాయం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

## EVE. INDONESIAN PREZ VISIT

ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు కొత్త ఢిల్లీలో సమావేశం అయ్యారు. భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు పాల్గొనడం ఇరు దేశాల మధ్య ఉన్న స్నేహానికి తగిన గుర్తింపు అని డాక్టర్ జైశంకర్ సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. బహుముఖ ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధికి అధ్యక్షుడు ప్రబోవో సూచిస్తున్న మార్గదర్శకత్వం, సానుకూల భావాలను ఆయన తెలుసుకున్నారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముందు నాలుగు రోజుల పర్యటన నిమిత్తం దేశాధ్యక్షుడు ప్రబోవో గత రాత్రి భారత్‌కు చేరుకున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గెరిటా ఆయనకు స్వాగతం పలికారు. తన పర్యటనలో, ఇండోనేషియా అధ్యక్షుడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలుసుకోనున్నారు.

\- ఎస్ ఎస్ డి

## VP-UP FOUNDATION DAY

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం సాటిలేని ప్రగతి సాధించిందని, అందులో ఉత్తరప్రదేశ్ ప్రత్యేక పాత్ర పోషించిందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ అన్నారు. ఎనిమిదేళ్లలో ఉత్తరప్రదేశ్ ఉత్తమ్ ప్రదేశ్‌గా అవతరించి ఇప్పుడు పారిశ్రామిక రాష్ట్రంగా అవతరించే దిశగా వేగంగా దూసుకుపోతోందన్నారు. ఈ రోజు ఉత్తరప్రదేశ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా లక్నోలో మూడు రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ధన్కర్ మాట్లాడుతూ - ప్రయాగ్‌రాజ్‌లో ఒక క్రమపద్ధతిలో ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల ప్రపంచం మొత్తం ఆశ్చర్యపోతోందని అన్నారు.

**\- ఎస్ ఎస్ డి**

## HARDEEP PURI-IEW

2025 ఇండియా ఎనర్జీ వీక్ అంటే భారత ఇంధన వారోత్సవం - ప్రపంచవ్యాప్తంగా రెండవ అతిపెద్ద ఇంధన కార్యక్రమంగా ఉందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరి ప్రకటించారు. కొత్త ఢిల్లీలోని ద్వారక- యశోభూమిలో ఫిబ్రవరి 11 నుండి 14 వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. ముంబయిలో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ వేదిక భారతదేశ ప్రధానమంత్రి ఉజ్వల యోజనకు అనుగుణంగా స్వచ్ఛమైన వంటల పరిష్కారాలను కనుగొనేందుకు జరుగుతున్న ప్రపంచ ప్రయత్నాలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కాన్ఫరెన్స్ లో 105 సెషన్‌లు జరుగుతాయి. 70,000 మందికి పైగా ప్రతినిధులు, 500 మంది వక్తలు పాల్గొంటారు. 10 కంట్రీ పెవిలియన్‌లు ఏర్పాటవుతాయి. U.S., UK, రష్యా, జపాన్, జర్మనీ , నెదర్లాండ్స్ వంటి దేశాల ప్రతినిధులు పాల్గొంటారు.

- ఎన్ ఎస్ డి

SECRETARY-REVIEW

ఈ నెల 26వ తేదీన ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో 76వ గణతంత్ర దినోత్సవం పరేడ్ ప్రత్యక్ష ప్రసారం కోసం ఆకాశవాణి, దూరదర్శన్ లు పూర్తి సన్నాహాలు చేశాయి. ఆకాశవాణి, దూరదర్శన్, నెట్ వర్క్, వేవ్స్ ఓటీటీ ప్లాట్ ఫాంపై ప్రత్యక్ష ప్రసారం అందుబాటులో ఉంటుంది. కర్తవ్య పథ్ లో పన్నాహాలను సమీక్షిస్తూ కేంద్ర సమాచార ప్రసార కార్యదర్శి సంజయ్ జాజు ప్రత్యక్ష ప్రసారం కోసం ఆకాశవాణి, దూరదర్శన్ లు చేసిన ఏర్పాట్లను సమీక్షించారు. ఇందుకోసం ఆకాశవాణి, దూరదర్శన్ ల బృందాలు చేసిన ప్రయమఃత్నాలు, ఏర్పాట్లను సంజయ్ జాజు అభినందించారు. ఈ ముఖ్యమైన జాతీయ ప్రసారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ప్రసారభారతి సీఈఓ గౌరవ్ ద్వివేది మాట్లాడుతూ ఈ సారి అత్యధిక నాణ్యత గల చిత్ర స్పష్టత కోసం 4 కె కెమెరాలను ఏర్పాటు చేయడం వల్ల గతంలో కంటే 8 రెట్లు స్పష్టత ఉంటుందని అన్నారు.

**MEA BRIEFING**

విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఆదివారం నుంచి రెండు రోజులపాటు చైనాలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా భారత్-చైనా మధ్య విదేశాంగ కార్యదర్శి ఉప మంత్రి యంత్రాంగం సమావేశం కానున్నారు. న్యూ ఢిల్లీలో మీడియాతో విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ, భారత విదేశాంగ కార్యదర్శి చైనా మంత్రితో సమావేశమవుతారని, ఆసక్తి గల ద్వైపాక్షిక అంశాలపై చర్చిస్తారని చెప్పారు. కజాన్‌లో జరిగిన సమావేశంలో నాయకుల మధ్య కుదిరిన అవగాహనకు అనుగుణంగా ఈ సమావేశం జరుగుతుందని ఆయన అన్నారు. ఆ తర్వాత ఇరుపక్షాలు ప్రత్యేక ప్రతినిధులతో పాటు విదేశాంగ మంత్రి స్థాయి సమావేశాలను కూడా నిర్వహించాయని జైస్వాల్ చెప్పారు.

- ఎస్ ఎస్ డి

**MP-LIQUOR BAN**

మధ్యప్రదేశ్ లో  పుణ్యక్షేత్రాలు గల 17 పట్టణాల్లో మద్యం అమ్మకాలను రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది. లోకమాత అహల్యాబాయి పవిత్ర నగరంగా పేరొందిన ఖర్గోన్ జిల్లా మహేశ్వర్‌లో ఈరోజు జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుంది. 17 మతపరమైన పట్టణాల్లోని 47 మద్యం దుకాణాలు పూర్తిగా మూసివేస్తారు. ఈ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ మీడియాకు తెలిపారు.

17 మతపరమైన పట్టణాలలో ఉజ్జయిని మునిసిపల్ కార్పొరేషన్, డాటియా, పన్నా, మాండ్లా, ముల్తాయ్, మందసౌర్, మైహర్ , మునిసిపల్ కౌన్సిల్ ప్రాంతాలైన ఓంకారేశ్వర్, మహేశ్వర్, ఓర్చా, చిత్రకూట్ , అమర్‌కంటక్ ఉన్నాయి. గ్రామ పంచాయతీ స్థాయిలో సల్కాన్‌పూర్ మాతా మందిర్, బర్మన్ కాలా, బర్మన్ ఖుర్ద్, కుందల్‌పూర్,  బండక్‌పూర్‌లో ఐదు కిలోమీటర్ల పరిధిలో ప్రస్తుత మద్య నిషేధ విధానం కొనసాగుతుంది.

- ఎస్ ఎస్ డి

**GUESTS**

న్యూఢిల్లీలో ఈ నెల 26న కర్తవ్యమార్గ్ లో నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని తెలంగాణలో పలు రంగాలకు చెందిన 135 మందికి కేంద్ర ప్రభుత్వం ఆహ్వానాలు పంపింది. 16 విభిన్న రంగాల్లో చేస్తోన్న విశిష్టమైన సేవలకు గాను వారిని ఎంపిక చేశారు. పిఎం కిసాన్ యోజన, పిఎం జన్ ధన్, పిఎం యశస్వి పథకం, పిఎం మత్స్య సంపద యోజన వంటి కార్యక్రమాల లబ్ధిదారులు ఎంపికైన వారిలో ఉన్నారు. వివిధ నేపథ్యాలకు చెందిన వారిని ఒకచోటకు చేర్చడం ద్వారా కేంద్ర ప్రభుత్వం సమష్టి భావనను పెంపొందించడం, ప్రజల మధ్య బంధాన్ని బలోపేతం చేయడం అనే లక్ష్యాన్ని నెరవేరుస్తోంది.

- **ఎస్ ఎస్ డి**

-

**AAP-BJP**

ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో పార్టీ టికెట్ లభించని ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే రాజేష్ రిషి పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ టికెట్లు అమ్ముకున్నారని ఆరోపించారు. రాజేష్ రిషి ఆరోపణల వీడియో దృశ్యాన్ని బిజెపి నాయకుడు అమిత్ మాలవీయ సామాజిక మాధ్యమంలో పంచుకున్నారు. ఆప్ పార్టీకి ఓటు వేయవద్దని ఓటర్లకు రాజేష్ రిషి విజ్ఞప్తి చేశారు.

**GAURAV::RZ** **EP-I** **24.01.2025**

**VP-UP FOUNDATION DAY**

Vice President Jagdeep Dhankhar has said that under the leadership of Prime Minister Narendra Modi, the progress of India is unmatched and Uttar Pradesh has played a special role in it. In eight years, Uttar Pradesh has become Uttam Pradesh and now it is rapidly moving towards becoming an enterprise state. Mr. Dhankhar said this

while inaugurating a three-day program in Lucknow on Uttar Pradesh Foundation Day today. Talking about the Maha Kumbh, the Vice President said, the whole world is surprised how such a big event is being organized in Prayagraj in such a systematic manner.

**S/B - VICE PRESIDENT**

The Vice President said that Chief Minister Yogi Adityanath is dedicated to the development of Uttar Pradesh with determination. Appreciating the decline in crime in the state, he said, this has led to a significant jump in the ease of doing business.

As part of the celebrations, six distinguished individuals who have brought international recognition to the state's growth and pride, were honored with the 'Uttar Pradesh Gaurav Samman'. Each recipient was presented with 11 lakh rupees, a certificate of appreciation, and a ceremonial stole by the Vice President. During the event, the Vice President also launched the e-portal for the Mukhyamnatri Yuva Udyami Vikas Abhiyan (M YUVA). The initiative aims to make young people self-reliant and entrepreneurial by providing interest-free loans.

Governor Anandiben Patel and Chief Minister Yogi Adityanath were present on this occasion. Spanning from January 24 to 26, the grand occasion showcases the state's rich cultural heritage, developmental journey, and strides in economic empowerment.

**<><><><>**

**OM AWASTHI/ LUCKNOW/ MAIL/ 1835 HRS.**

**MP-LIQUOR BAN**

The Madhya Pradesh government has banned the sale of liquor in 17 religious towns of the state. This decision was made in the state cabinet meeting held today in Maheshwar, Khargone district, known as the holy city of Lokmata Ahilyabai.

This decision will come into effect on April 1. 47 liquor shops in 17 religious towns will be completely closed, and these shops will not be relocated. Chief Minister Dr. Mohan Yadav informed the media about this decision.

**S/B-MP CM**

The 17 religious towns include Ujjain Municipal Corporation, Datia, Panna, Mandla, Multai, Mandsaur, Maihar, and the municipal council areas of Omkareshwar, Maheshwar, Orchha, Chitrakoot, and Amarkantak. The existing policy of liquor prohibition will continue within a radius of five kilometers in Salkanpur Mata Mandir, Barman Kala, Barman Khurd, Kundalpur, and Bandakpur at the Gram Panchayat level.

**<><><><>**

**SANJEEV SHARMA/ BHOPAL/ MAIL/ 1806 HRS.**

**HARDEEP PURI-IEW**

Union Minister for Petroleum and Natural Gas, Hardeep Singh Puri, announced that India Energy Week (IEW) 2025 will be the second-largest energy event globally, spanning over 1 lakh square meters in exhibition space and featuring extensive participation and sessions. Scheduled from February 11 to 14, at Yashobhoomi, Dwarka, New Delhi, the event promises to be a landmark gathering for the energy sector. Speaking to the media in Mumbai, the Minister emphasized the significance of the Clean Cooking Ministerial, which will be hosted alongside IEW 2025. This platform aims to strengthen global efforts for the adoption of clean cooking solutions, with India's Pradhan Mantri Ujjwala Yojana (PMUY) serving as a global model for addressing energy access challenges.

The conference will host 105 sessions, morethan 70,000 delegates, 500 speakers, and 10 country pavilions, with participants from countries like the U.S., UK, Russia, Japan, Germany, and the Netherlands. Thematic zones will cover hydrogen, renewables, biofuels, and petrochemicals. Over 20 Foreign Energy Ministers, 90 CEOs from Fortune 500 energy companies, and leaders of international organizations will

attend. IEW 2025 will focus on energy security, equitable transitions, international collaboration, resilience, capacity building, and digital advancements.

**<><><><>**

**ANKITA APTE, SHAILAJA TIWALE/ MUMBAI/ MAIL/ 1803 HRS.**

**MEA BRIEFING**

Foreign Secretary Vikram Misri will be on a two day visit to China from Sunday for a meeting of the Foreign Secretary-Vice Minister mechanism between India and China. Briefing media in New Delhi, Ministry of External Affairs MEA Spokesperson Randhir Jaiswal said, the Foreign Secretary will be meeting his counterpart, the Vice Minister in China, where all issues of bilateral interest will be discussed. He said, this meeting flows from the understanding that the leaders reached in Kazan. Mr Jaiswal said, subsequent to that, both sides had meetings of the special representatives and Foreign Minister-level meetings as well.

**(BYTE : RANDHIR JAISWAL)**

On a media query on fencing Bangladesh border, the MEA Spokesperson said, there have been many agreements between India and Bangladesh to fence the border. Fencing the border is necessary so that crime-related incidents can be prevented. He said, India wants that the agreements made with Bangladesh to fence the border should also be positively implemented. Mr Jaiswal said, the fencing being done on both sides of the border is being done as per the agreements made between the two countries. On a query on illegal immigration, Mr Jaiswal said, India is against illegal immigration especially because it is linked to several forms of organised crime. He said, for Indians, not just in the United States, but anywhere in the world, if they are Indian nationals and they are overstaying or they are in a particular country without proper documentation, Government of India will take them back provided documents are shared with MEA, so that it can verify their nationality, that they are indeed Indians. If that happens to be the case, then MEA will take things forward and it will facilitate their

return to India.

**<><>ANUPAM/1700**

**EVE. INDONESIAN PREZ VISIT**

External Affairs Minister Dr. S. Jaishankar today called on Indonesian President Prabowo Subianto in New Delhi. In a social media post, Dr. Jaishankar remarked that the Indonesian President's participation as the Chief Guest at India's 76th Republic Day celebrations will be a fitting tribute to the cherished friendship between the two countries. He acknowledged President Prabowo's guidance and positive sentiments for the development of our multifaceted bilateral ties. President Prabowo arrived in India last night for a four-day visit ahead of the 76th Republic Day celebrations. Minister of State for External Affairs Pabitra Margherita received him at the airport in the national capital. During his visit, the Indonesian President will meet President Droupadi Murmu and Prime Minister Narendra Modi. This is President Prabowo's first visit to India after assuming office in October last year. The visit will provide an opportunity for the leaders to undertake a comprehensive review of bilateral ties, as well as to discuss regional and global issues of mutual interest. India and Indonesia share warm and friendly ties. As a Comprehensive Strategic Partner, Indonesia is an important pillar in India's Act East Policy and the Indo-Pacific region.

**<><>PALLAVI/1755 HRS**

**JAL SHAKTI-DAVOS**

Jal Shakti Minister C. R. Patil has underscored that India is not only deeply

committed to water conservation but is also driving a transformative revolution in this critical sector. Delivering the keynote address at the India Pavilion at the World Economic Forum 2025 in Davos, Mr. Patil said that through large-scale efforts, the nation has significantly strengthened its water resources, setting a global benchmark for sustainable water management. Calling for strengthened international cooperation and collective action, Mr. Patil emphasized that water scarcity, further aggravated by climate change, overpopulation, and overuse, is a universal challenge. He said that over the years, the government has made remarkable progress in ensuring access to safe drinking water for rural India.

The World Economic Forum provides a platform for the ministry to showcase India's groundbreaking initiatives in WASH innovation and climate resilience, emphasizing efforts to promote equitable and inclusive access to WASH services.

**<><>PALLAVI/1621 HRS**

**GAURAV EP-I 24.01.2025**

**SECRETARY-REVIEW**

Akashvani and Doordarshan are fully geared up for the live coverage of the 76th Republic Day parade from Kartavya Path on 26th January. The live coverage will be broadcast and telecast across the entire network of Akashvani and Doordarshan, along with the WAVES OTT platform. To review the preparedness at Kartavya Path, Secretary

of Information and Broadcasting, Sanjay Jaju, today took stock of the arrangements made by Akashvani and Doordarshan for the live coverage. Mr. Jaju lauded the efforts of the Akashvani and Doordarshan teams, saying that everyone is working to ensure the telecast and broadcast of this important national event. He said that cameras and optical fiber lines have been set up to ensure uninterrupted broadcast of the Republic Day parade.

**(S/B - Sanjay Jaju's Bite in English and Hindi on the NSD social media handle)**

Prasar Bharati CEO, Gaurav Dwivedi, said that this time, 4K cameras have been deployed to ensure high-quality picture resolution, which is eight times better than before. He also mentioned that the parade will be broadcast on the WAVES OTT platform.

**<><><> Bhupendra/1548**

**GAURAV** **EP-I**

**24.01.2025**

**EVE. CEC-ECI CONFERENCE**

Chief Election Commissioner Rajiv Kumar today highlighted that biometric authentication is a promising innovation that not only minimizes impersonation and multiple voting but also ensures that votes cast belong to the rightful owner. He made these remarks while delivering the valedictory address at the concluding session of the

two-day International Conference organized by the Election Commission of India in New Delhi.

Mr. Kumar mentioned that India has also started the exercise of collecting biometrics of voters, and the process is ongoing. He underlined that remote voting is revolutionary, as this technology enables citizens to cast their votes from anywhere, breaking down traditional barriers for marginalized groups, including persons with disabilities, elderly persons, and those residing abroad. Mr. Kumar added that any mechanism of remote voting must be accompanied by foolproof secrecy and security of voting. He said that on the second day of the conference, the election management bodies discussed various electronic voting mechanisms that were presented in the conference yesterday. Mr. Kumar said that electronic voting mechanisms are instrumental in speeding up the voting process, reducing human errors, and ensuring quicker vote tallying.

**[Byte-Rajiv Kumar]**

On the second day of the conference, the Delhi Declaration 2025 was adopted by Election Management Bodies (EMBs), forming a working group to address social media, AI, and cybersecurity issues. The event brought together EMB representatives from 13 countries, including Bhutan, Georgia, Namibia, Uzbekistan, Sri Lanka, Indonesia, Kazakhstan, Ireland, Mauritius, the Philippines, Russia, Tunisia, and Nepal. The conference theme is "Global Election Year 2024: Reiteration of Democratic Spaces and Takeaways for EMBs." **<><>PALLAVI/1509 HRS**

**EVE. PM KARPURI THAKUR**

Vice President Jagdeep Dhankar and Prime Minister Narendra Modi today paid tribute to former Bihar Chief Minister Bharat Ratna Karpuri Thakur on his birth anniversary. In a social media post, the Vice President said that Karpoori Thakur was the Messiah of Social Justice, and he implemented reservations, opening vast opportunities for a large population. The Prime Minister said that Mr Thakur dedicated

his entire life to social justice and made many efforts in this direction. He added that Mr Thakur's life and ideals will continue to inspire every generation of the country.

**<><>PALLAVI/1457 HRS**

**GAURAV EP-I 24.01.2025**

**AAP-BJP**

Aam Aadmi Party MLA Rajesh Rishi, who has been denied a ticket in this election, today accused party convener Arvind Kejriwal of selling tickets. In a social media post, BJP leader Amit Malviya shared Mr. Rishi's video in which he is seen making allegations against Mr. Kejriwal. Mr. Rishi appealed to voters to defeat AAP in this election.

**<><>PALLAVI/DIWAKER/1655 HRS**

**HIMANI RANA DP-I 24.01.2025**

**RAJNATH BLAST**

Defense Minister Rajnath Singh has expressed condolences over death in a blast in Ordnance Factory at Bhandara, Maharashtra. In a social media post, he said he is deeply saddened to know about the blast. Mr. Singh prayed for the speedy recovery of the injured. The Minister added that the rescue teams are deployed at the site and all efforts are being made to provide assistance to those who are affected.

**AKSHIT/1356**